శ్రీయుత గౌరవనీయులైన సెక్రెటరీ గారి ద్వారా గౌరవ ఛైర్మన్ మరియు కమిషన్ సభ్యులు, తెలంగాణ రాష్ట్రం గారికి... నమస్కారములు... అర్యా!

TSERC HYDERABAD
INWARD
21 JAN 2023
No.
Sign

**విషయము :** 2023-24 సంవత్సరమునకు సంబంధించి A.R.R.పై సలహాలు, సూచనలతో పాటు అభ్యంతరాలను విన్నవించుకుంటున్నాం.

× × ×

తమరు నిర్వహించే బహిరంగ విచారణలలో నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వగలరని ప్రార్థన.

నేను [illegible]............, చిరునామా / ఫోన్ నెం. : 9949959985
H.NO. 164/2 [illegible]
గ్రామం-కల్లూరు- మండలము-కల్లూరు, జిల్లా-ఖమ్మం-507209.

గౌరవ ఛైర్మన్ గారు చొరవ తీసుకొని కమిషన్ ద్వారా అన్ని జిల్లాలలో చేపట్టిన, చేపడుతున్న అవగాహనా సదస్సుల వల్ల గ్రామీణ / రైతు వినియోగదారులకు ఎంతో మేలు జరుగుతుంది. దేశంలో ఎక్కడా లేని విధంగా అవగాహనా సదస్సులు నిర్వహించి అలసత్వాన్ని, అవినీతిని నియంత్రించేందుకు కృషి చేస్తున్న గౌరవ ఛైర్మన్ గారికి, కమిషన్ సభ్యులకు మరియు E.R.C. సిబ్బందికి ధన్యవాదములతో పాటు కృతజ్ఞతాభివందనలు వ్యక్తిగతంగా మరియు భారతీయ కిసాన్ సంఘ్ తరఫున తెలియజేసు కుంటున్నాము. A.R.R. మరియు ఇతర వినియోగదారులకు సంబంధించి అన్ని పత్రాల మాతృభాష అయిన తెలుగులో ఉండాలని కోరుచున్నాను.

1. **Category-III** : ప్రార్థనా స్థలాలకు సంబంధించిన దానికి 6.40 మరియు 7.00 రూ.ల ఉన్న దానిని 5.00 రూ.లు per Unit గా చేసి తగ్గించడానికి A.R.R. లో ప్రతిపాదించినందుకు SPDCL, NPDCL మరియు Cess సిరిసిల్లా వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ గౌరవ కమిషన్ వారు దానిని అనుమతించాలని ప్రార్థిస్తున్నాము.

2. H.T.-III క్యాటగిరిలో ఎయిర్‌పోర్ట్, రైల్వే స్టేషన్ మరియు బస్ స్టేషన్ల ఉన్న దాని నుండి ఎయిర్‌పోర్టును విడదీసి వేరే Category క్రిందకు తీసుకువచ్చి దానికి తగిన Tariff నిర్ణయించాలి. రైల్వే స్టేషన్‌లు, బస్‌స్టేషన్‌లను ఎయిర్‌పోర్టులకు వేరేగా చూడాలి. ఎయిర్‌పోర్టులో Parking, Air Cargo, మరియు ఇతర సేవలకు రైల్వే, బస్ స్టేషన్‌లలో ప్రయాణీకులు చెల్లించే రేట్లకు చాలా తేడాలు ఉన్నాయి. ఎయిర్‌పోర్టులు పూర్తిగా వ్యాపార దృక్పథంతోనే నడుస్తున్న సంస్థ. రైల్వే, బస్ స్టేషన్‌లు సామాన్య ప్రజల సేవకు ప్రేమకు పాత్రమవుతున్నాయి. గౌరవ కమిషన్ వారు ఇటీవల ఆదేశాలలో Aviation మరియు Non-Aviation ను విడదీయమని తెలిపారని ప్రస్తుత A.R.R.పేజి నెం.16 ఐటమ్ నెం. 4 Tariff Order 2022-23లో పేజి నెం. 244, ఐటమ్ నెం. 4లో తెలిపారు. దానికి సమాధానంగా మీ ఆదేశాలను పాటిస్తామని తెలిపారు. 2022 సెప్టెంబర్ వరకు కమిషన్ వారు సమయమిచ్చినా, ఇంతవరకు ఏమి చేసారో తెలపలేదు.

ఏ క్యాటగిరికీ సంబంధించిన సర్వీసులు ఎన్ని ఉన్నాయి? మొత్తం G.M.R. ఎయిర్‌పోర్టు 5400 ఎకరాల విస్తీర్ణంలో End Use Aviation, Non-Domestic మరియు Commercial Star Hotesl, Advertisements మనకు బాహ్యంగా కనిపిస్తున్నాయి. ఇందులో End Use ఆధారంగా ఏ Category సర్వీసుల్లో ఎంత వినియోగం అవుతుందో తెలియజేయండి. H.T. లో అడ్వర్‌టైజ్‌మెంట్ క్యాటగిరికి టారిఫ్ నిర్ణయించబడలేదు. End Use ను దృష్టిలో పెట్టుకొని, కమిషన్ వారు తెలిపిన ప్రకారంగా Tariff అమలు

పేజీ తరువాయి 2....

చేయడానికి ఆస్కారమే లేదు. Tariff లేని దానిని ఎలా అమలు చేస్తారో తెలియజేయగలరు. 30-09-2022 వరకు ఆదేశాలు పాటించకుంటే అత్యధిక Tariff గా తరువాత A.R.R. లో ప్రొజెక్షన్ చూపించమని కమిషన్ వారు తెలిపారు. అత్యధిక టారిఫ్ ప్రొజెక్షన్‌గా ఈ A.R.R. లో చూపించలేదు.

గౌరవ కమిషన్ వారు వాస్తవ End Use ను పరిశీలింపజేసి L.T. -2 C Advertisement Hoardings, 13 రూ.లుగా L.T. లో ఉన్న Tariff (ధరలు) ను దృష్టిలో యుంచుకొని ధరలు నిర్ణయించి, లాభాపేక్షతో పని చేస్తున్న G.M.R. ఎయిర్‌పోర్ట్ ద్వారా నష్టపోతున్న ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకొని సరియైన ధరను రాబట్టాలని కోరుచున్నాము.

**3. ట్రాన్స్‌ఫార్మర్‌ల రవాణా :**

గ్రామీణ వినియోగదారులు - SPDCL పరిధిలో 14 సర్కిల్‌లలో 15,761 D.T.R. లు స్వంత రవాణా చేసుకున్నారని, A.R.R. పేజి నెం. 85లో తెలియపరిచారు. అత్యధికంగా నల్గొండలో ఉన్నాయి. NPDCL పేజి నెం. 81లో 9041 D.T.R. లు రైతులే రవాణా చేసుకున్నారని తెలిపారు.

ఇందులో గమనించాల్సిన విషయం D.T.R. వినియోగదారులే (రైతులే) తీసుకు వచ్చారంటే దానిని ఎవరు దింపారు? ఎవరు బండిలో లోడ్ చేసారు? దానికి సంబంధించిన T-Note ఇతరత్రా పేపర్ వర్క్ ఎవరు చేసారు? (దానికి ఎంత ఖర్చు పెట్టారనేది క్షేత్రస్థాయి పరిశీలనలో తేలుతుంది) దానిని ఎవరు అన్‌లోడ్ చేశారు? తిరిగి రిపేర్ చేయించడానికి కానీ లేక రీప్లేస్‌మెంట్‌కు కానీ రైతులకెంత ఖర్చు అయింది? తిరిగి D.T.R. Fit ఎవరు చేసారు? ఎంత ఖర్చు అయింది? ఇట్టి Process లో నైపుణ్యం లేని వారు ఈ పని చేసినందుకు ప్రమాదాలు ఎన్ని జరిగాయి? ఒకవేళ జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు?

4. ప్రతి Agricultural Service వద్ద 15 వోల్టుల బల్బు వెలిగించుకోవడానికి గతంలో గౌరవ కమిషన్ వారు అనుమతించారు. న్యూట్రల్ వైర్ లేకుండా బల్బు వెలిగే అవకాశం ఉండదు. కావున న్యూట్రల్ వైరు సౌకర్యం కావాలని గౌరవ కమిషన్ వారిని అర్థించగా వారు అనుమతించారు. డిస్కమ్ వారు దశల వారీగా న్యూట్రల్ వైర్ సౌకర్యం కల్పిస్తామని తెలియజేశారు. కానీ ఇప్పటి వరకు అట్టి సౌకర్యము రాష్ట్రంలో ఎక్కడా కల్పించడం లేదు. వెంటనే న్యూట్రల్ వైర్ సౌకర్యం ఏర్పడేటట్లు తగిన చర్యలు తీసుకోవాలని గౌరవ కమిషన్ గారిని కోరుచున్నాము.

5. విద్యుత్ ప్రమాదాల వల్ల దుర్మరణాలు చెందిన వారి సంఖ్య SPDCL, ARR లో పేజి నెం. 267, 268లో NPDCL పేజి నెం. 87, 97లో వివరించారు. (తక్షణ సహాయం కూడా చెల్లించామని తెలిపారు. NPDCL వారు దుర్మరణానికి కారణాలు కూడా వివరించారు. SPDCL వారు కారణాలు వివరించలేదు. ప్రమాద కారణాలను గుర్తిస్తే వాటిని అరికట్టే చర్యల గురించి ఆలోచించవచ్చు. తగిన చర్యలు తీసుకోవచ్చు. మరణాలకు ఎక్స్‌గ్రేషియా బాధిత కుటుంబానికి పరిష్కారం కాదు. అది తాత్కాలిక ఉపశమనం మాత్రమే. దుర్మారణాలను తగ్గించడానికి తగిన చర్యలలో భాంగా వినియోగదారులు ఏమి చేయాలి? డిస్కమ్‌ల బాధ్యత ఏమిటి? అనేది అవగాహనా గ్రామస్థాయిలో సదస్సుల ద్వారా, Wall Writing ల ద్వారా Flexi ల ద్వారా గ్రామాల్లో మరియు డిస్కమ్ ఆఫీస్‌లలో గ్రామ, మండల, పంచాయితీ మరియు తహసీల్దార్ కార్యాలయంలలో ఏర్పాటు చేసే ప్రయత్నం చేయాలని డిస్కమ్‌ల మరియు కమిషన్ వారిని కోరుతున్నాము. SPDCL, CMD రఘుమారెడ్డి గారు సంక్రాంతి సందర్భంగా పతంగులు ఎగురవేసే వారు ప్రమాదాలకు లోనుకాకుండా ఉండడానికి

పేజీ తరువాయి 3....

తగిన సూచనలు వివరణాత్మకంగా ఇచ్చారు. అటువంటి చర్యలు గ్రామీణ ప్రాంతంలో కూడా చేపట్టాలి. విద్యుత్ షాక్ వల్ల గాయపడిన వారికి కూడా తక్షణ సహాయం అందించాలి.

6. S.O.P. లో D.T.R. రిపేర్ రీప్లేస్‌మెంట్ నగరాల్లో 24 గంటలు గ్రామాల్లో 48 గంటలుగా ఉన్నది. నగరాలలో వినియోగదారుల నుండి ఎటువంటి సహాయాన్ని ఆశించకుండానే కొన్ని నిమిషాలు లేక గంటలలో విద్యుత్ పునరుద్ధరణ చేస్తున్నారు. గ్రామాల్లో కూడా 24 గంటలలో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరిగేటట్లు చర్యలు గైకొనాలి. కానీ గ్రామాల్లో క్షేత్రస్థాయి సిబ్బంది అలసత్వం, అవినీతి వల్ల కావచ్చు, ఇంకేదైనా కారణం కావచ్చు, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ ఆలస్యం అవుతుంది అనేది వాస్తవం. D.T.R ట్రాన్స్‌పోర్ట్ గ్రామీణ వినియోగదారులు (రైతులు) చేస్తున్నారని, A.R.R. లో తెలిపారు. అంటే రైతులే కాలిపోయిందని గుర్తించి, డిస్కమ్ సిబ్బంది దృష్టికి తీసుకువచ్చి, వారు మేము నిస్సహాయులమని తెలిపిన తరువాత ఎవరో ఒకరు రైతులందరినీ ఒక్కటిగా చేసి, డబ్బులు జమచేసి, వాహనం మాట్లాడి, T-Note వ్రాయించి, ఇతర ఇబ్బందులన్నీ పడి తిరిగి బిగించిన తరువాత, విద్యుత్ సరఫరాకు పునరుద్ధరణ జరిగే అవకాశం ఉంది.

గ్రామాల్లో దాని వల్ల డబ్బులు వసూలు చేసేవారు. ఇవ్వని వారిపై దౌర్జన్యం చేసేవారు. ఇలాంటి సివిల్, క్రిమినల్ పంచాయితులు కూడా జరిగే అవకాశం ఉంటుంది. డబ్బు వసూలు చేసిన వారు కొంత ఎక్కువ వసూలు చేసి, ఎవరికి ఇవ్వాల్సినవి వారికిచ్చి కష్ట పడ్డందుకు అలుపు తీర్చుకునే కార్యక్రమాలు కూడా ఉంటాయి. చివరికి డబ్బు వసూలుకు మాకు ఎటువంటి సంబంధం లేదని డిస్కమ్ క్షేత్రస్థాయి సిబ్బంది వాస్తవమే అని చెబుతున్నారు. గ్రామీణ వినియోగదారులను రెండవ తరగతి వినియోగదారులుగా పక్షపాత ధోరణితో చూడరాదు. రోడ్లు రవాణా అభివృద్ధి అయినందున, రైతుల సహకారం కూడా దొరుకుతుంది. కావున 24 గంటలలో D.T.R. మార్పిడి చేసే విధంగా కమిషన్ వారు చర్యలు గైకొనాలని ప్రార్థిస్తున్నాం.

7. D.T.R. మీటర్ల పెట్టుట గురించి, 2022-23 Tariff Order లో ఇచ్చిన ఆదేశం 18కి సంబంధించిన సమాధానం A.R.R. SPDCL పేజి నెం. 21లో R.E.C. కి 93.0 కోట్ల అప్పు కొరకు వినతిపత్రం ఇచ్చాము అని తెలిపారు.

NPDCL వారు 378.55 కోట్ల మీటర్లకు రూ. 136.16 కోట్ల మీటర్ల నిర్వహణ కొరకు ఖర్చు కాగలదు. ఇది భారమైన విషయము. చర్చించాల్సి ఉంది అని తెలిపారు. డి.టి.ఆర్. లకు మీటర్లు బిగించే బదులు (Dedicated Feeder) వ్యవసాయ సమర్పిత లైన్‌లకు సబ్-స్టేషన్‌లోనే మీటర్‌లను బిగించే ఏర్పాటు చేసినట్లయితే సంఖ్య తగ్గుతుంది. కావున ఖర్చు తగ్గే అవకాశం ఉంటుంది. మీటర్‌కు రక్షణ ఉంటుంది. మెయింటనెన్స్ కూడా తగ్గుతుంది. ఫీడర్‌లకు అవకాశం లేని చోట పేరెంట్ D.T.R. వద్ద కానీ ఇతర అనువైన స్థలంలో కానీ ఏర్పాటు చేయవచ్చునని మా సూచన. ఇట్టి విషయమై డిస్కమ్‌ల వారు మరియు గౌరవ కమిషన్ వారు చొర వతీసుకోవాలని కోరుచున్నాము.

8. Toll Free నెంబర్‌లు 18004253600, 18004250028 గల వాటికి ఫోన్ చేస్తే మీ A.E. గారికి తెలిపారా అని ప్రశ్నిస్తున్నారు. Toll Free నెంబర్‌కు ఫోన్ చేస్తే విధిగా Complaint Book చేసుకొని, రిజిస్టర్ నెంబర్ వెంటనే జారీచేసి పని జరిగితేంత వరకు తగిన చర్యలు తీసుకోవాలి. Toll Free నెంబర్‌లను ప్రచారం చేయాలి. D.T.R. వద్ద Bill Collection Centres ల వద్ద అన్ని డిస్కమ్ ఆఫీస్‌లలో కూడా వ్రాయించాలి. Toll Free నెంబర్ వారి నుండి సరియైన స్పందన (Response) కు సమస్య పరిష్కారం కానట్లయితే Toll Free నెంబర్‌కు సంబంధించిన ఉన్నతాధికారులు ఫోన్ నెంబర్‌లు కూడా తెలియపరచాలి. Discom వారి ఏకీకృత Toll Free నెంబర్‌లను ప్రోత్సహించాలి.

పేజీ తరువాయి 4....

9. Cost of Service Category wise A.R.R. లో చూపించారు. Cost of Service లో ఏ ఏ Component లు లెక్కిస్తారు. ఉదా : విద్యుత్ కొనుగోలు, మౌళిక వసతులు ఉదా : విద్యుత్ స్తంభాలు, Conductor, D.T.R.లు, సబ్-స్టేషన్లు లాంటివి ఉంటాయా ఏమి ఏమి ఉంటాయో తెలియజేయగలరు.

10. Additional Consumption Deposit (A.C.D.) లు డిస్కమ్‌ల వారు వసూలు చేస్తున్నారు. ఏదో ఒకసారి అట్టి సర్వీస్‌పై ఎక్కువ లోడ్ రికార్డు అయినదానిని లెక్క లోకి తీసుకుంటున్నామని తెలిపారు. సర్వీస్ గల ఇంటిలో శుభ, అశుభ సందర్భాలప్పుడు అదనపు వినియోగం అవుతుంంది. అటువంటి సందర్భాలలో ముందస్తు అనుమతి తీసుకుంటే మినహాయిస్తామని ఒక ఉన్నతాధికారి తెలిపారు. ఈ విషయం వినియోగదారులకు తెలియదు. అయితే అశుభ సంఘటనలు జరిగినప్పుడు ఇది సాధ్యం కూడా కాదు. కావున ఒక సంవత్సరం వినియోగాన్ని లెక్కలోకి తీసుకుని గతం కంటే ఎక్కువ ఉంటే ఆ నిష్పత్తిలో A.C.D. లు కలెక్టు చేయవలసిందిగా తదనుగుణంగా వినియోగదారులపై పడుతున్న అదనపు భారాన్ని దృష్టిలో పెట్టుకొని, నిర్ణయం తీసుకోవాల్సిందిగా గౌరవ కమిషన్ వారిని ప్రార్థిస్తున్నాము. A.C.D. కట్టిన వారి కాంటాక్ట్ లోడ్ పెంచుతున్నట్లుగా అది బిల్లులో రిఫ్లెక్ట్ అవుతుందా డిస్కమ్ వారు తెలియజేయగలరు.

11. O.R.C. Agricultural Service కు మెటీరియల్ ధరలు పెరిగాయని, O.R.C. వేలాది రూ.లు లక్షలాది రూ.లు కట్టమని తెలుపుతున్నారు. అసలు మౌళిక సదుపాయాలైన Polls, కండక్టర్, ఇతరత్రాలు ఎవరు ఏర్పాటు చేయాలి? అది ఎవరి ఆస్తి? వినియోగదారులు డబ్బులు చెల్లించిన మేరకు వినియోగదారునికి, యాజమాన్య హక్కులు ఉంటాయా? తెలియజేయగలరు. మెటీరియల్ ధరలకు వినియోగదారునికి సంబంధం ఏమిటి? గతంలో ఒక D.D. కడితే సుమారు 3 పోల్స్‌కు సరియే సామాను తెచ్చి Install చేసేవారు ధరలు పెరిగితే, మేము చెల్లించే D.D. సుమారు 6,000 రూ.లను ఆ నిష్పత్తిలో 10 లేక 20 శాతం పెంచాలి. కానీ O.R.C. పేరున లక్షలాది రూ.లు రైతు వినియోగదారుల పైన వేయరాదు. గతంలో ఇచ్చినంత మెటీరియల్ ప్రస్తుతము మరియు భవిష్యత్తులో కూడా ఇవ్వాలి.

ఇట్టి విషయమై తగిన చర్యలకు ఉపక్రమించవలసిందిగా గౌరవ కమిషన్ వారిని ప్రార్థిస్తున్నాము.

12. **Over Dues Over 50,000/- Over 6 నెలలు :** TS SPDCL . వారికి 6 నెలలకు 50 వేలు పైబడిన L.T. మరియు H.T. బాకీలు మొత్తం 8 వేల 717 కోట్ల 98 లక్షల 38 వేలుగా పేజి నెం. 286 ఫార్మాట్ నెం. 9 (ఎ) లో చూపించారు. ఇందులో ఎక్కువ మొత్తం Category H.T.-IV Irrigation కు సంబంధించినది. 4 వేల 869 కోట్ల 90 లక్షల 7 వేలుగా మరియు H.T.-1 Industry బాకీ 3 వేల 437 కోట్ల 47 లక్షల 32 వేలుగా చూపించారు. H.T.-IV మరియు H.T. - 1 మొత్తం బాకీ కలిపితే 8 వేల 307 కోట్ల 38 లక్షల 3 వేలుగా ఉంది. దానిని మొత్తం బాకీ అయిన 8 వేల 717 కోట్ల 98 లక్షల 38 వేల నుండి తీసివేయగా ఇతర అన్ని Category బాకీ మొత్తం 410 కోట్ల 60 లక్షల 35 వేలు మాత్రమే. ఇందులో అధిక మొత్తం బాకీ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సింది తరువాత పరిశ్రమల వారు చెల్లించాలి. మరి రెండు వర్గాల వారు కూడా డిస్కమ్‌లకు అందుబాటులో ఉండేవారే. ఎందుకు వసూలు చేయలేక పోతున్నారో డిస్కమ్ వారు తెలియజేయాలి. సత్వరమే ఇట్టి బాకీలు వసూలు అయ్యేవిధంగా చట్టపరమైన చర్యలు చేపట్టాలి. తగిన చర్యలు తీసుకోవాలని గౌరవ కమిషన్ వారిని ప్రార్థిస్తున్నాము.

NPDCL H.T.-IV Irrigation 5,131.71 కోట్లు మరియు H.T.-I పరిశ్రమల వారికి 1,071.53 కోట్లుగా ఉన్నది.

SPDCL - Rs. 4869.907 Crores + NPDCL Rs. 5131.710 Crores

= Total Rs.10,001.617 Crores

పేజీ తరువాయి 5....

మొత్తం అమౌంట్ : 10 వేల కోట్ల పైగా రెండు డిస్కమ్‌లకు కలిసి H.T.-IV క్యాటగిరీకి రాష్ట్ర ప్రభుత్వము చెల్లించాల్సి ఉంది.

H.T.-I Industrial

SPDCL Rs. 3,437.47 Crores + NPDCL Rs. 1,071.53 Crores

= Total Rs.4,509.00 Crores

మొత్తం అమౌంట్ : 4 వేల 5 వందల కోట్ల పైగా రెండు డిస్కమ్‌లకు కలిసి H.T.-I క్యాటగిరీకి పరిశ్రమలు చెల్లించాల్సి ఉంది.

రాష్ట్ర ప్రభుత్వము, పరిశ్రమల వారు కలిపి సుమారుగా 15 వేల కోట్ల రూపాయలు రెండు డిస్కమ్‌లకు కలిసి బాకీ కలిగి ఉన్నారు.

సామాన్య వినియోగదారులు ఒక నెల బిల్లును డ్యూ డేట్ తరువాత వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తారు.

13. అగ్రికల్చరల్ సర్వీసులకు సంబంధించి రాష్ట్రప్రభుత్వం రైతాంగానికి ప్రేమతో, బాధ్యతతో చెల్లించే బిల్లు ఒక సర్వీసుకు ఎంత డిస్కమ్ వారికి చెల్లిస్తున్నారు తెలియజేయాలి. రైతాంగం బిల్లు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించేది. మాకు వెల్లడించినట్లయితే మేము మా ముఖ్యమంత్రి గారిపై మరియు ప్రభుత్వము వారిపై మరింత గౌరవంతో, కృతజ్ఞతా భావంతో ఉంటామని తెలియజేస్తున్నాము.

14. SPDCL, A.R.R. పేజి నెం. 86లో Loose Spans 1 లక్షకు పైగా (Bent) వంగిన Polls సుమారు 55 వేలు HG Fuse 75 వేలకు పైగా, L.T. Fuse 51 వేలకు పైగా Fencing 14 వేలకు పైగా D.T.R. Plinth సరిపోయేంత ఎత్తు లేనివి 9500 పైగా ఉన్నానని తెలుపుతూ దాని పై Action Plan ప్రకటించారు. మొత్తం ఎప్పటి వరకు పూర్తిచేస్తారు.

NPDCL, A.R.R. పేజి నెం. 85, 86 లో చాలా పనులు చేశామని తెలిపారు. సుమారు 2 లక్షల పైగా స్తంభాలు, 1578 ట్రాన్స్‌ఫార్మర్ ప్లింత్ (గద్దెలు) పునర్‌నిర్మాణం చేశామని, Loose Spans 86 వేలకు పైగా సరిచేశామని తెలిపారు.

ఇట్టి పనులు జరిగినట్లయితే అభినందనీయమే. ఇంకా ఏమైనా మిగిలినవి కూడా గుర్తించి, సంఖ్యను ప్రకటించి, పనులు పూర్తిచేయాలని కోరుతున్నాము.

దీనిపై సత్వరమే చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా Loose Spam వల్ల అట్టి (Wires) Conductors Tractors పై ఉన్న గడ్డికి తగిలి, నెత్తిన మంచం ఎత్తుకు పోయే వారికి కూడా గతంలో Conductor తగిలి దుర్మరణం చెందడం జరిగింది. Plinth తక్కువ ఎత్తులో ఉన్న కారణంగా పశువులు, మనుషులు దుర్మరణం చెందిన, చెందుతున్న సంఘటనలు ఉన్నాయి.

15. C.G.R.F. కు వచ్చిన ఫిర్యాదులపై C.G.R.F. వారు ఇచ్చిన ఆర్డర్ నిర్ణీత సమయంలో అమలు చేయడం లేదు. C.G.R.F. వారు ఇచ్చిన ఆర్డర్ పైన C.G.M. Operations అధికారి పర్యవేక్షణ ఉండాలి. వినియోగదారుని నుండి పనిపూర్తి అయి సంతృప్తి చెందినట్లుగా వ్రాత పూర్వకంగా తీసుకొని, C.G.R.F. కు పంపే ఏర్పాటు చేయాలి. ప్రతి మూడు మాసాలకు ఒకసారి C.M.D. గారు సమీక్ష చేయాలని కోరుతున్నాము.

పేజీ తరువాయి 6....

16. SPDCL Hyderabad South Circle లో మొత్తం వినియోగం ఎంత? ఎన్ని యూనిట్‌లు? ఎంత పర్సంటేజి బిల్ కలెక్షన్ వస్తుందో తెలియజేయగలరు. తక్కువ బిల్లు రావడానికి కారణాలు తెలపగలరు. SPDCL వారు మొత్తం బిల్లు రాబట్టడానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

17. వ్యవసాయ సర్వీసుల వద్ద రైతులు తమ పశువులకు నీరు తాగిస్తే అగ్రికల్చర్ సర్వీసును కమర్షియల్‌గా మారుస్తామని డిస్కమ్ అధికారులు తెలుపుతున్నారు. కానీ జి.ఎమ్.ఆర్. ఎయిర్‌పోర్టులో అడ్వర్‌టైజ్‌మెంట్ క్యాటగిరీని విస్మరించారు. ఎల్.టి.లో అడ్వర్‌టైజ్‌మెంట్ క్యాటగిరీకి యూనిట్‌కు రూ. 13 గా ఉన్నది. హెచ్.టి.లో ఈ క్యాటగిరీ లేదు. ఎక్కువకు ఎక్కువ రూ. 8 లకు మించి లేదు. ఇక్కడ క్యాటగిరీ అతిక్రమణ చేసినా లెక్కలోకి తీసుకోరు. హైదరాబాద్ సౌత్ సర్కిల్ అయితే అసలు సర్వీసులుండి బిల్లు చెల్లించకపోయినా, సర్వీసులు లేకుండా విద్యుత్ వినియోగం చేసుకున్నా, బిల్లులను సక్రమంగా వసూలు చేయరు. అమృత ఆహారానికి ఆలవాలమైన పాడి పంట, పశువులపైన మాత్రం అధికారులు క్రౌర్యం చూపిస్తారు. వ్యవసాయంలో పాడిపంట రెండూ భాగమే అని గుర్తించి, రైతు స్థాయిలో పశువుల పెంపకాన్ని వ్యవసాయంగానే పరిగణించాలని గౌరవ కమిషన్ వారిని ప్రార్థిస్తున్నాము.

**సిరిసిల్లా సెస్‌కు ప్రత్యేకం :**

1. సెస్ ఏ చట్టం అంటే సహకార చట్టమా లేక కంపెనీ చట్టమా అనుసరించి పనిచేస్తుందో తెలపగలరు.

2. సెస్ 2021-22 మరియు 2022-23 ఆదాయం ఎంత? వ్యయం ఎంత? 2023-2024 ఆదాయ వ్యయాల అంచనా ఎంత?

3. అగ్రికల్చర్ నూతన సర్వీసుల కొరకు అప్లయి చేసుకుంటే రైతు ఎంత చెల్లించాలి? 1 పోల్‌కు, రెండు పోల్‌లకు, మూడు పోల్‌లకు మరియు 25 కె.వి. డి.టి.ఆర్. (ట్రాన్స్‌ఫార్మర్)కు, 63 కె.వి. ట్రాన్స్‌ఫార్మర్‌కు ఎంత చెల్లించాలి? అగ్రికల్చర్ కొత్త సర్వీసులు కావాలనుకునేవారు వినియోగదారుల బాధ్యత ఏమిటి? ఏ పనులు చేయాలి? ఎంత డబ్బును చెల్లించాలి? సెస్ బాధ్యత ఏమిటి? సెస్ వారి సేవలు మరియు మెటీరియల్ ఏమిటి? ఏమిస్తారు?

4. ఎన్.పి.డి.సి.ఎల్. వారు మరియు ఎస్.పి.డి.సి.యల్. వారు ఎ.ఆర్.ఆర్. విద్యుత్ కొనుగోలు అమ్మకాలు 2021-22, 2022-23 మరియు అంచనా 2023-24 తెలిపారు. ఎస్.వో.పి. వివరాలు, ప్రమాదవశాత్తు దుర్మరణాలు, ఎన్ని, ఎలా, ఎందుకు జరిగినాయి, వాటి ఎక్స్‌గ్రేషియా గురించి డి.టి.ఆర్. రిపేర్స్ గురించి మరియు రవాణా ఎస్.వో.పి. సమయంలో ఏమి చేసారో వారు తెలిపారు. ఓవర్‌డ్యూస్ ఎల్.టి. & హెచ్.టి. క్యాటగిరీ వైజ్ ఇచ్చారు. సెస్ వారు కూడా ఇటువంటి వివరాలన్నీ కూడా తెలపాలి. సెస్ ఎన్.పి.డి.సి.యల్.కు చెల్లించాల్సిన బాధ్యత ఎంత? కాస్ట్ ఆఫ్ సర్వీస్ క్యాటగిరీ వైజ్ తెలియజేయాలి? ఎన్.పి.డి.సి.ఎల్. ఏకీకృత టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 0028 సేవలు సెస్ ఏరియాకు కూడా వర్తింపజేయాలి. ఉదా : సి.జి.ఆర్.ఎఫ్. సేవల లాగా.

భవదీయ

Copy to :
1. CGM, RAC, TS SPDCL
2. CGM, RAC, TS NPDCL
3. MD, CESS, Siricilla